తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
23 జూలై 2025
పేజీలు : 10
Follow :





## సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లే కీలకం

**గద్వాల నడిగడ్డ,జూలై 22 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వన మహోత్సవంలో మొక్కలు నాటడం తదితర అంశాలపై సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ సాంఘిక, బిసి,మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయదానికి అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడికి ఇబ్బంది కలగకుండా పూర్తి చర్యలు చేపడుతున్నామన్నారు. భూ భారతిలో నమోదైన దరఖాస్తులను నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ దీప్తి కలెక్టర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీకి పటిష్ఠ కార్యాచరణ

- 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జులై 22 (జనం సాక్షి):**
జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పటిష్ట కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వన మహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని తెలిపారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేసేందుకు లక్ష్యాలకు అనుగుణంగా నిర్విరామంగా కృషి చేయాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని వేగం పెంచి ప్రత్యేక కార్యాచరణ ద్వారా 15 రోజుల్లో పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలన్నారు. వనమహోత్సవం టార్గెట్ పూర్తి అయిన దగ్గర జియో టాకింగ్ తప్పనిసరి అని తెలిపారు. నేషనల్ హైవేస్ పూర్తి అయిన దగ్గర ప్లాంటేషన్ కార్యక్రమం పూర్తి చేయాలని, దేవాలయ భూముల్లో ప్లాంటేషన్ విషయంపై దృష్టి సారించాల న్నారు. దేవాలయ ఆవరణలో బయో ఫెన్సింగ్ కింద చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని మార్కింగ్ చేసుకుని ఇండ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టే మిగతా 6లో..

## అనిల్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 22 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్ కుమార్ హత్య కేసులో ప్రధాన నిందితుడు షాబొద్దీన్ ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. మంగళవారం రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డితో కలిసి డీఎస్పీ ఈ వివరాలను వెల్లడించారు. గతంలో జరిగిన అనిల్ కుమార్ హత్యకేసు జిల్లాలో కలకలం రేపిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సోమన్నగారి రవీందర్ రెడ్డి, నాగరాజు, నాగభూషణం, ఫరీద్, అశోక్ లను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. విజయవాడకు చెందిన షాబుద్దీన్, చిన్న ఘటన తర్వాత పరారీలో ఉన్నారు. అనిల్ కుమార్ కారులో వెళ్తున్న సమయంలో షాబొద్దీన్ గన్‌తో కాల్చి హత్య చేసినట్టు పోలీసులు వెల్లడించారు. హత్య అనంతరం షాబొద్దీన్ విజయవాడకు పరారయ్యాడు. ఆయనను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపి, అక్కడి నుంచి అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసులో ఇప్పటివరకు ఐదుగురిని రిమాండ్కు తరలించగా, షాబొద్దీన్తో పాటు పరారీలో ఉన్న చిన్న కోసం గాలింపు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

## కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

**బాధితునికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల, జులై 22 (జనం సాక్షి):**
మండల పరిధిలోని తుప్పుడుగడ్డ తండాకు చెందిన లష్కరియా నాయక్ గొర్రెల మందపై మంగళవారం కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 30 గొర్రెలు మృతి చెందగా, 20 గొర్రెలకు గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వెంటనే స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సూచించడంతో వెంటనే స్పందించిన నాయకులు లష్కరియా నాయక్‌ను పరామర్శించి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అందించిన రూ. 25 వేలను అందజేశారు. మిగతా 4లో..

## గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

**శివ్వంపెట జూలై 22 జనంసాక్షి:**
శివ్వంపెట మండల పరిధిలోని దొంతి, ఉసిరిక పల్లి మధ్యలో ప్రధాన రహదారికి 100 మీటర్ల శివారులో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతదేహాన్ని గమనించిన స్థానికులు శివ్వంపేట పోలీసులకు మంగళవారం సమాచారం అందించారు. ఒక గుర్తు తెలియని వ్యక్తిని రాయితో బలంగా తలపై కొట్టి చంపినట్లు తెలుస్తుంది. మృతుడు ఎవరు, ఎందుకు చంపారని, కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చిన తర్వాత పరిశీలించి ఈ వ్యక్తి మృత



దేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తామని ఏఎస్ఐ, సాయిలు తెలిపారు. మృతుని వేరేచోట చంపి ఇక్కడ పడి వేసారా, లేక ఘటన స్థలం లోనే చంపారా, అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఘటనకు సంబంధించి, వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ సంఘటన స్థలాన్ని తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, శివ్వంపెట ఎస్సై మధుకర్ రెడ్డి లు పరిశీలించారు. ఆ తర్వాత తూప్రాన్ సిఐ రంగకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం మృతుడిని గుర్తు తెలియని వ్యక్తిగా భావిస్తున్నామని, ఎవరికైనా మృతుడి ఆచూకీ లభిస్తే తమకు సమాచారం అందించాలని సిఐ విజ్ఞప్తి చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**సదాశివపేట జూలై 22 (జనం సాక్షి)**
అనారోగ్యంతో వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మంజూరైన చెక్కులను బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. సదాశివపేట మండలం వెల్టూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు చెక్కులను పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ వేలాదిమంది పేద మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయని ద్వారా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో సీఎం సహాయనిధి ద్వారా చెక్కులను అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు సత్యనారాయణ, సురేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చోటు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఎంపిసిలో చేరేందుకు దరఖాస్తులు

**కృష్ణ, జులై 22 (జనం సాక్షి):**
కృష్ణ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 2025 - 2026 సంవత్సరానికి గాను ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం చదవడానికి ఆసక్తి గల విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి శాలిని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం కోర్సుకులో 10 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థినిలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




## పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజీగా నిర్మాణం చేపట్టాలి

**అమరచింత జూలై 22 జనం సాక్షి :**
మంగళవారం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో 3,4,9, వార్డులలో ప్రవహిస్తున్న పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని మున్సిపాలిటీ ప్రజలు సాధన కమిటీ అధ్యక్షులు కె, రాజన్న ఎస్, నారాయణ కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ వార్డులకు ఉపయోగకరంగా ఉన్న పెద్ద చెరువు కాలువను తాసిల్దార్ కార్యాలయం నుండి మాల వీధి మొసట్ల వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గతంలో మంత్రి వాకిటి శ్రీహరి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌కు కలసి పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజీ నిర్మించాలని అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించాం అన్నారు. ఇప్పటికైనా మా మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగప్ప శీను ప్రసాదు మహేందర్ జి తదితరులు పాల్గొన్నారు.



# 25న జరిగే బంద్‌ను విజయవంతం చేయండి

**జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ - జేఏసీ కార్యాలయంలో బంద్ కరపత్రాలు ఆవిష్కరణ**



**చేర్యాల జులై 22 (జనంసాక్షి) :** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 25న జరిగే బంద్ ను విజయవంతం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. ఈనెల 25న తలపెట్టిన బంద్‌కు సంబంధించిన కరపత్రాలను మంగళవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్ మాట్లాడుతూ.. చేర్యాల రెవెన్యూ డివిజన్ గురించి ఈనెల 25న చేపట్టే నాలుగు మండలాల బంద్ విజయవంతం చేయాలని కోరారు. గత ఎన్నికల్లో రెవెన్యూ డివిజన్ అంశం గురించి జనగామలో జరిగిన సభలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన ఒక నెలలోనే రెవెన్యూ డివిజన్ ను ప్రకటిస్తామని అన్నారని, ఇప్పటికైనా 2025 డిసెంబర్ లోపే రెవెన్యూ డివిజన్ ను ప్రకటించాలని అందుకే ఈనెల 25న 4 మండలాల బందు నిర్వహిస్తున్నామని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశం చేర్యాల ప్రాంతానికి భౌతిక పరమైన అంశమే కాదు చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక చేర్యాల ప్రాంత ప్రజల అస్తిత్వం ఉనికి ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నది కాబట్టి ఎవరు ఏ రూపంలో జేఏసీలు ఏర్పాటుచేసిన ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి భాగస్వాములు అవుతున్నారన్నారు. గత పది సంవత్సరాల నుండి రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని రకాల పార్టీలు జేఏసీలతో మమేకమై పోరాడుతున్నాయని అన్నారు. ఈనెల 25న తలపట్టే బంధు ద్వారా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి తమ ప్రజల యొక్క రెవెన్యూ డివిజన్ ఆకాంక్షను తెలియజేస్తామని అన్నారు. 25న జరిగే బంధు కోసం సిపిఐ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, న్యూడెమోక్రసీ,ఆర్ఎస్పి, బీఎస్పీ, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం, వివిధ కుల సంఘాలు, యువజన సంఘాలు, అందరూ స్వచ్ఛందంగా తమ మద్దతు ను తెలియజేసి బందును విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, సనవాల ప్రసాద్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహచారి, పొన్నబోయిన మమత, పోలోజు వెంకటాద్రి, ఎక్కలదేవి సుధాకర్, నంగి కనకయ్య, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిరాం భద్రయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, కర్రె నర్సిరెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ లక్ష్యం

- సియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ అంజద్
- నిరుపేద విద్యార్థిని చదువుకు సియా ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**కల్వకుర్తి జులై 22(జనం సాక్షి)**
నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ లక్ష్యమని సమాజ సేవలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల కేంద్ర నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ రసూల్ కూతురు సయ్యద్ సమీరా గత ఏడాది 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణతతో పాస్ అయింది.పై చదువులు చదివించడానికి సయ్యద్ సమీరా తల్లి వద్ద ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది.. విషయం తెలుసుకున్న ఆమనగల్లు పట్టణ ముస్లీం మైనార్టీ నాయకులు నిరుపేద విద్యార్థిని పైచదువులకు ఆర్థిక చేయూతనివ్వాలని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజీయా మక్బూల్ కు సంప్రదించగా ఆయన ఈ విషయం సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్‌కు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ సమీరాకు ఇంటర్ మొదటి సంవత్సరంలో 30 వేల రూపాయల చెక్కు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయడానికి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మాజీ కౌన్సిలర్ నాజీయా నివాసంలో 50వేల రూపాయల చెక్కును కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సమక్షంలో సమీరాకు అందజేశారు.ఈ సందర్భంగా సియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ అంజద్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమ అభివృద్ధితో పాటు విద్యా వైద్య సేవలే లక్ష్యంగా సియా ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా వైద్య చదువు పూర్తి చేసేంతవరకు పూర్తి చదువు ఖర్చులు సియా ఫౌండేషన్ యే భరిస్తుందని ఆయన తెలిపారు. సమాజంలో నిరుపేద ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,ముస్లీం మైనార్టీ నాయకులు అయ్యుబ్ ఖాన్,ఇంతియాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి,జహంగీర్, ఏజాస్,హఫీజ్,లతో పాటు విద్యార్థిని తల్లి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి



**ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య**

**ఉర్కొండ జులై 22 (జనం సాక్షి) :**
త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు స్థానం కల్పించాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య తెలిపారు. ఊరుకొండ మండల తాసిల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో కృష్ణయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ వికలాంగుల హక్కుల చట్టం 2016 ఐక్యరాజ్యసమితి చట్టంలోని మార్గదర్శకాల ప్రకారం గ్రామపంచాయతీ , మండల పరిషత్, జిల్లా పరిషత్ పురపాలక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్ వంటి స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవులు అర్హులైన వికలాంగులకు నియమించాలనీ , ఇతర రాష్ట్రాల మాదిరిగా ప్రాతినిధ్యం కల్పించాలనీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో వికలాంగులకు న్యాయం చేయాలనీ వినతి పత్రంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య, కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మాడుగుల రవి, ఉర్కొండ మండల అధ్యక్షుడు పోలే లక్ష్మయ్య, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిఅప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ స్వరూపరాణి**



**మల్దకల్ జులై 22 (జనంసాక్షి)**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప ఆదేశాల మేరకు మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ డిసీస్ దృష్టిలో ఉంచుకొని సబ్ సెంటర్లలో క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యాధికారిణి డాక్టర్ స్వరూపరాణి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్ ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప రాణి మాట్లాడుతూ గ్రామంలో ఒక్కరు అంతకంటే ఎక్కువ జ్వరంతో వాంతులు, విరేచనాలు, ఉన్నట్లయితే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో ఫీవర్ సర్వేలు, డయేరియా సర్వే నిర్వహిస్తూ ఆ ప్రాంతంలో క్యాంపులు నిర్వహించాలని సిబ్బంది అందరూ వారంలో రెండు రోజులు డ్రై డే,ప్రతిరోజు ఫీవర్ సర్వేలు నిర్వహిస్తూ విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ఉండాలని,సెలవులు మంజూరు ఉండవని ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆశా కార్యకర్తలకు ఫ్యామిలీ ప్లానింగ్ పై శిక్షణ ఇచ్చారు. టిబి ముక్త్ భారత్ అభియాన్, హైరిస్క్ ఏరియా దృష్ట్యా, జిల్లా అధికారి డాక్టర్ రాజు ఆయుష్మాన్ ఆరోగ్య హాస్పటల్లో ఉచిత వైద్య శిబిరం టిబి నిర్ధారణ పరీక్షల కొరకు మొబైల్ ఎక్సరే ఆధునిక గళ్ళ నిర్ధారణ పరికరంతో జిల్లా బృందం విచ్చేసి ఇక్కడే అనుమానిత పేషెంట్లకు ఎక్స్రేలు తీసుకొని వ్యాధి ఉంటే నిర్ధారించి తక్షణమే వారికి ట్రీట్మెంట్, మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టీంసాదిక్, నరేందర్,విజయ్, రసూల్,టెక్నీషియన్లు, సిహెచ్ఓ వెంకటస్వామి, హెల్త్ సూపర్వైజర్ శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెట్టించిన ఉత్సాహంతో సప్తాహ భజనలు



**మల్దకల్ జూలై 22 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతిసప్త భజన కార్యక్రమం నాలుగవ రోజు మంగళవారం కొనసాగుతున్నది.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది. శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి, ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మల్దకల్ భజన మండలి, భక్తాదులు, భక్తి పాటలతో భజన జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పచ్చర్ల,నీలిపల్లి,సద్దలోనిపల్లి, ఉత్తనూరు, తుపత్రాల గ్రామాల భజన మండలి సభ్యులు పాల్గొని భజన సంకీర్తనలు ఆలపించారు.భజన సప్తహానికి వచ్చిన సభ్యులకు దేవస్థానం తరపున అన్నదానం ఏర్పాటు చేశారు.

## వి.ఎస్. అచ్చుతనందుకి సంతాపం



**అమరచింత జూలై 22 జనం సాక్షి :**
భగత్ సింగ్ నగర్‌లో మంగళవారం సిపిఎం జెండా అవతనం చేసి వి.ఎస్. అచ్చుతనందుకి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఎస్, అజయ్ మాట్లాడుతూప్రతి కమ్యూనిస్టు సభ్యుడు విఎస్ అచ్చితానందు చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భీమా 27వ సబ్ డిస్ట్రిబ్యూటర్ మరమ్మతులు చేపట్టి**

# పంటలకు సాగునీరు అందించాలి

**మాజీ రైతుబంధు అధ్యక్షుడు గౌడనాయక్**



**శ్రీరంగాపూర్ జూలై 22 (జనం సాక్షి) :** రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేసే పద్ధతిలో భాగంగా వరి విత్తనాలు ట్రాక్టర్ ద్వారా పొలములో దాదాపు 40రోజుల క్రితం కంబాలా పురం తాండ, నాగరాల తాటిపాముల రైతులు వడ్లు చల్లుకున్నారు, కొందరు వరి తుకాలు పోసుకున్నారు. అట్టి వ్యవసాయ పొలాలకు భీమా 27ప్యాకేజి సబ్ డిస్టిబూటర్ ద్వారా గత 10 యేండ్ల నుండి కాలువా ద్వారా వచ్చే నీళ్లతో సేద్యం పనులు చేసుకుంటున్నారు. కాని ఈ సంత్సరం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల పొలాలు బీటలుగా మారి వేసిన విత్తనాలు తూకలు ఎండి పోతున్నవి. కెనాల్ విషయంలో నీటి సరఫరా చేయమని అధికారులను సంబంధిత ప్రజా పరిపాలకులను మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆర్ గౌడ నాయక్ రైతులతో భీమా ఈఈ కార్యాలయానికి వెళ్లి మాకు సబ్ డిస్ట్రిబ్యూటర్ 27 మరమ్మతులు చేపట్టి త్వరగా సాగుకు నీటి సరఫరా కల్పించండి ఎన్నో సార్లు వినవించిన అధికారులు స్పందించడం లేదని శ్రీరంగాపూర్ మండలం మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆర్ గౌడ నాయక్ అన్నారు. ఇప్పటికైనా స్పందించి 27 సబ్ డిస్టిబూటర్ మరమ్మతులు చేపట్టి వ్యవసాయానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

**ఉర్కొండ జులై 22 (జనం సాక్షి) :** మండలంలోని ముచర్లపల్లి, బాల్యలోక్య తాండా, జగబోయినపల్లి గ్రామాలను సందర్శించి నర్సరీలను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు. నిర్మాణములో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించడం జరిగింది. ముచ్చర్లపల్లి గ్రామంలో జరుగుచున్న ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. బాల్యలోక్య తాండా ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయ హాజరును పరిశీలించడం, విద్యార్థులకు అందిస్తున్న అభ్యాసన విధానం, వారి నైపుణ్యం, మధ్యాహ్నం భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమవ్వగా, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ (ఎంపీఓ), నర్సింహా (ఏపిఓ), వాసుదేవ్ (టెక్నికల్ అసిస్టెంట్) పంచాయితీ కార్యదర్శులు బాలస్వామీ, మహేష్, హరికృష్ణ ఫీల్డ్ అసిస్టెంట్స్ మల్లయ్య, శ్రీ ఆంజనేయులు పాల్గొన్నారు.





# శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనం

**జడ్చర్ల, జులై 22 (జనం సాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మకు మంగళవారం కాలనీ మహిళలు బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా చల్లగా ఉండాలని అమ్మవారిని కోరారు. బోనాల సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పిట్టల మురళి, కౌన్సిలర్లు శశికిరణ్, లత, చైతన్య గౌడ్, బుక్క మహేష్, జ్యోతి రెడ్డి, నాయకులు నర్సింలు, కొండల్, కృష్ణారెడ్డి, అంజిబాబు, కుమార స్వామి, వెంకటయ్య, శ్రీనులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలు దాడిలో 30 గొర్రెలు మృతి

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి చరవాణిలో లష్కరియా నాయక్ తో మాట్లాడి ధైర్యం తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, నాయకులు ప్రణీల్ చందర్, శంకర్ నాయక్, ఇంతియాజ్ పాల్గొన్నారు. కావేరమ్మపేట పశు వైద్యాధికారిని ఆషారాణి మృతి చెందిన గొర్రెలను పరిశీలించి, ధ్రువీకరించారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి**

**కొత్తపల్లి జూలై 22 (జనం సాక్షి)**
ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. సభ్యత్వాన్ని కొనసాగించి, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం తపస్ అన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న కొత్త పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాటానికి తపస్ సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. మన యొక్క సమస్యలను పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై సంఘాల కతీతంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రీడామైదానములో ఖోఖో ఆడుతూ, క్రీడాకారులలో ప్రేరణ కలిగించారు. ఆటలో మెళకువలను ప్రదర్శిస్తూ, వారిలో స్ఫూర్తిని నింపారు. విద్యార్థినిలు క్రీడలలో రాణిస్తూ భవిష్యత్తులో క్రీడాకోటలో ఉద్యోగాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాజర్, రంగ శ్రీనివాస్, దేవేంద్రప్ప, వేణుగోపాల్, వెంకట్ రాములు, విజయ్, భీమ్సేన్, నగేష్,ఆనందం, సుజాత , వరలక్ష్మి, పిడి కతలప్ప, షఫీ తదితరులు పాల్గొన్నారు.



## కెటిఆర్‌ను కలిసిన ధ్యాప విజితా రెడ్డి



**వెల్దండ జులై 22 (జనంసాక్షి) :** మంగళవారం తెలంగాణ భవన్లో మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఈనెల 24 న తన బర్తే సందర్భంగా తెలంగాణ భవనంలో GiftAsile కిట్లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టినటువంటి కిట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిట్లను పూర్తిగా రాకుండా అడ్డుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇది ఓ గుణపాఠమని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా పలువురికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఇచ్చినటువంటి కిట్లు పలువురికి అందజేశారు. పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ ద్యాప విజిత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## భూనీడు కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్



**కొత్తపల్లి జూలై 22 (జనం సాక్షి)**
కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శ్రీమతి ప్రసన్న రాణి రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రసన్న రాణి దేవరకద్ర కళాశాల నుండి పదోన్నతిపై భూనీడ్ కళాశాలకూ రావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, భాస్కర్, తిరుపతయ్య , హేమలత, సంజీవ్, ఆస్పియా సుల్తానా, మల్లేష్, మోహన్ రెడ్డి, రాణి, రషీద్, కాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**కొత్తపల్లి జూలై 22 (జనం సాక్షి)**
కొత్తపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. కొడంగల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి కాడ వెంకట్ రెడ్డి, తాసిల్దార్ జయరాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ వార్ల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తరగతి గదుల సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు

- పాఠశాలను మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**బిజినపల్లి జులై 22 జనం సాక్షి**
మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా పరిశీలించారు. ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల తరగతి గదులను గ్రామంలోని మరో పాఠశాలకు మార్చేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ డీఈఓను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. పాఠశాలను భవనం స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు స్థితుల వ్యవస్థలో ఉంటే ఇదే గ్రామంలో ఉన్న మరో పాఠశాలకు తరగతి గదులను మార్పు చేయాలని కలెక్టర్ డిఇఓను ఆదేశించారు. విద్యార్థుల భద్రత పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు ఉపాధ్యాయుల వివరాలు విద్యార్థుల రోజువారి హాజర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరిశీలించారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయాన్ని సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. కలెక్టర్ వెంట రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరి, నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్, ఎంఈఓ రఘునాథ్, తాహసిల్దార్ మునీరద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

# బేస్మెంట్ బిల్లును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్నిక రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంగళవారం నారాయణపేట పట్టణంలోని 12వ వార్డు బహార్ పేట్ లో మొదటి విడుతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై బేస్మెంట్ నిర్మించుకున్న లబ్ధిదారురాలు సాజిదా బేగంకు ప్రభుత్వం నుండి మంజూరైనా రూ.లక్ష రూపాయల చెక్కును నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు దురుద్దేశంతో ఇందిరమ్మ బిల్లులు రావని తప్పుడు ప్రచారం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అపోహలు సృష్టి స్తున్నారని వాటిని లబ్ధిదారులు నమ్మొద్దు అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకోవాలని కోరారు. రాబోయే



మూడేళ్లలో నియోజకవర్గంలో ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. బేస్ మెంట్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి వారికి త్వరగా వారి అకౌంట్‌లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. సలీం, సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్, మహిమూద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్ వరలక్ష్మి కార్తీక్,పళ్ళ అనిల్,యూసఫ్ తాజ్, కుర్వ మనోజ్,గడ్డం వినోద్,ఆకుల బాలప్ప అడ్వకేట్, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ఎండి అజీమ్, హౌసింగ్ పిడి శంకర్ నాయక్, వార్డ్ ఆఫీసర్ భీంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో మహిళా సాధికారత, బాలల సంక్షేమంపై అవగాహన

**మక్తల్, జూలై 22 (జనంసాక్షి)**
మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నరసింహులు, అనిత (జెండర్ స్పెషలిస్ట్), లక్ష్మీకాంత్ పాల్గొన్నారు. అందులో భాగంగా నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహ చట్టాలపై అవగాహన కల్పించారు. అమ్మాయిలను రక్షిద్దాం, అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. విద్య కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. పిల్లల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098 (24/7 అందుబాటులో ఉంటుంది) గురించి తెలియజేశారు. ఈ నంబర్‌కు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాలని, సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేటి




సమాజంలో విద్య ఆవశ్యకతను నొక్కి చెబుతూ అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత జీవితాన్ని ఏర్పర్చుకోవాలని అన్నారు.

జెండర్ స్పెషలిస్ట్ అనిత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల క్రమశిక్షణ, చదువుపై దృష్టి సారించాలని, వారికి తగిన సమయం కేటాయించాలని కోరారు. పిల్లలను బాల కార్మికులుగా కాకుండా విద్యావంతులుగా చూడాలని సూచించారు. బేటీ బచావో, బేటీ పఢావో పథకం ముఖ్య ఉద్దేశ్యం లింగ నిష్పత్తిని పెంచడం అని, ప్రతి అమ్మాయి చదువుకొని తన కాళ్ళ మీద నిలబడాలని, తల్లిదండ్రుల మాట వినాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని కోసం కృషి చేయాలని అన్నారు. వయస్సు పైబడిన వారిని ఎవరూ పట్టించుకోనట్లయితే 14567కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం ద్వారా వారిని వృద్ధాశ్రమానికి తరలించి సంరక్షిస్తారని తెలిపారు.

లక్ష్మీకాంత్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతను హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాలను, అవి జీవితాలను ఎలా నాశనం చేస్తాయో వివరించారు. యువతను లక్ష్యంగా చేసుకుని ఈ మాదక ద్రవ్యాలు ప్రబలుతున్నాయని, వాటికి బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ నరేష్, అధ్యాపకులు హరిశ్చంద్ర, జాంగీర్, రమేష్ గౌడ్, నర్సోజి, మహేష్, లక్ష్మి కాంత్ రెడ్డి, బాలరాజ్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**బెజ్జంకి, జులై 22 (జనం సాక్షి):**
మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు.

అనంతరం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని, రైతుల ఆవేదనను, అభివృద్ధిలో వెనుకబడిన తెలంగాణ ప్రజల గోసను తన గొంతుకగా గల్లీ నుంచి ఢిల్లీలో మాట్లాడిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు అని అన్నారు. రాజకీయాల్లోనే కాకుండా ప్రజా ఉద్యమాలు,తెలంగాణ రాష్ట్ర అవశ్యకతతోనే సాధ్యం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని అన్నారు. తెలంగాణ ప్రజల మనసులో బోయినపల్లి వినోద్ కుమార్‌కి ప్రత్యేక స్థానం ఉందని, ఆయన ఆయురారోగ్యాలతో, మరిన్ని అత్యున్నత పదవులను అధిరోహించాలని, నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలి అని మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దుంబాల రాజా మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు అన్నాడి సత్యనారాయణ రెడ్డి, జెల్ల అయిలయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, నాయకులు గుబిరే మల్లేశం, నలువాల స్వామి, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, కుర్ర అయిలయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్ ,విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు బిగుళ్ళ దుర్గ సుదర్శన్,పొట్లపల్లి శివ కృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు కల్లూరి రమేష్, మామిండ్ల తిరుపతి,పుట్ట సంపత్,అమరగొండ రాజు,ఆయిలేని నరసింహ రెడ్డి,చెరుకూరి నర్సయ్య,లింగాల బాబు,బోనగిరి ఆనంద్,నిమ్మ ప్రతాప్ రెడ్డి,రాగుల ప్రశాంత్,మొగిలి తిరుపతి,బెజ్జంకి శేఖర్, బెజ్జంకి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా మహంకాళి అమ్మ ఊరేగింపు



**జోగిపేట జులై22(జనంసాక్షి)**
ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ క్రాంతి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారు ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ముందుగా మహంకాళి అమ్మవారి ప్రతిమకు వివిధ రకాల పుష్పాలు, నిమ్మకాయల మాలలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. మహంకాళి ఊరేగింపు ఉత్సవాల సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు కదాల రాములు ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, గుర్రం కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ 3వ వార్డు నాయకులు జిన్నా విజయ్ కుమార్‌లు అమ్మవారి ప్రతిమ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి ప్రతిమను పెట్టి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పోతరాజులు తమ విన్యాసాలతో అలరించారు. డప్పు చప్పుళ్ళు.. డోలువాయిదాలతో అమ్మవారి ఊరేగింపు ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై అమ్మవారి ఊరేగింపును తిలకించారు. క్లాక్ టవర్, గౌని చౌరస్తా మీదుగా పోచమ్మ దేవాలయం వరకు ఈ ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి మందిర క్రాంతి యూత్ సీనియర్, జూనియర్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనిధి రుణాలు గూగుల్ పే ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చు

**- జిల్లా డిఆర్‌డిఓ అధికారి సరస్వతి**

**తూప్రాన్ జులై 22 (జనం సాక్షి):**
శ్రీనిధి మహిళా బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న మహిళలు గూగుల్ పే ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చని జిల్లా డిఆర్డిఓ సరస్వతి తెలిపారు. మనోహరాబాద్ మండల సమైక్య కార్యాలయంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మనోహరాబాద్ మండలంను కాస్ట్ ఉద్దేశంతో గూగుల్ పే ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చని ఆమె తెలిపారు. ముఖ్యఅతిథిగా బ్యాంక్ లింకేజ్ క్యాష్ లెస్ కార్యక్రమం గురించి వివరంగా తెలిపారు. మహిళలు బ్యాంకు లోన్ తీసుకున్న రుణాలను శ్రీనిధి మహిళా రుణాలు లాగా ఫోన్పే గూగుల్ పే ద్వారా చెల్లించాలని సూచించడం చెప్పారు. మొట్టమొదటగాజిల్లాలో మనోహర బాద్ మండలంలో మాడల్‌గా జరుగుతుందని ఆమె చెప్పారు. ఏపిఎం పెంటా గౌడ్, అధ్యక్షురాలు లతా, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి బలవంతంగా భూములను తీసుకోవద్దు

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, నర్సింలు డిమాండ్**



**కొండాపూర్ జులై 22 (జనం సాక్షి)**
మండలంలోని సిపిఎం పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ మండలంలో సన్న చిన్న కారు రైతులు గత కొద్ది సంవత్సరాల నుండి భూములు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అట్టి భూములను గత ప్రభుత్వంలాగే భూములను తీసుకొని రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా భూములను రైతుల నుండి తీసుకొని బడా పెట్టుబడిదారులకు అప్పచెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. అట్లాంటి ప్రయత్నాలు వెంటనే ప్రభుత్వాలు విరమించుకోవాలని ఒకవేళ భూములే గనుక తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సిపిఎం కార్యకర్తలు డిమాండ్ చేశారు. మండలంలో అలియాబాద్,తోగార్పల్లి , మాందాపూర్, ముని దేవునిపల్లి, గ్రామాలలో భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. గంగారం గ్రామంలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసి పొజిషన్ చుయించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూర్ చేసి ప్రతి ఒక్కరు ఇండ్లు నిర్మించుకోవడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయా లన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు రూ.26000 వేతనం ఇవ్వాలని అలాగే డ్రెస్ యూనిఫామ్, సబ్బులు, సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్,ఆసిఫ్, అలీ, సభ్యులు గంగమ్మ, వెంకన్న, సంజీవులు, కిషన్, రత్నయ్య,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ పతాక ఆమోదిత దినోత్సవం



**బెజ్జంకి,జులై 22,(జనం సాక్షి):**
మండల కేంద్రంలోని చిలాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆమోదిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులచే గ్రామంలోని ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి పథకావిష్కరణ దినోత్సవాన్ని ప్రజలకు గుర్తు చేశారు. అనంతరం సమావేశంలో ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ వై.రవీంద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని రఘుపతి వెంకయ్య రూపొందించగా దానిని ఆవిష్కరించిన రోజు జులై 22 తారీకు అని,అందుకోసమే మనమందరం ఏకమై తెలంగాణ పథకావిష్కరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. జాతీయ పతాకం రూపకల్పన,దానిపై చర్చ దాని ప్రాముఖ్యత,గౌరవం,దాని పట్ల ప్రజలు చూపిస్తున్న దేశభక్తి తదితర అంశాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి మమత,శ్రీనివాస్,పవ్వాడి మల్లికార్జున్,హరీష్,శానగొండ శరత్,ప్రధానోపాధ్యాయులు తిరుమలేష్,పాఠశాల అధ్యాపక బృందం రామంచ రవీందర్,చంద్రమౌళి,కవిత విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని నేడు విద్యా సంస్థల బంద్

**- ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**

**చేర్యాల జులై 22 (జనంసాక్షి) :** విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్, వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ బంద్ ముఖ్య ఉద్దేశం విద్యాశాఖ మంత్రిని నియమించాలి, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకొని రావాలి, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్స్, ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలి,అద్దె భవనాలలో నడుస్తున్న గురుకుల హాస్టల్స్ భవనాలను సొంత భవనాలు నిర్మించాలి,నూతన జాతీయ విద్యా విధానం ఎన్.ఈ.పీ 20–20 రద్దుచేసి తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలో అమలు చేయకుండా తీర్మానం చేయాయాలి, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లో వెంటనే విడుదల చేయాలి,పెండింగ్ కాస్మోటిక్ చార్జీలో విడుదల చేయాలి, బడ్జెట్, చిన్న ప్రైవేట్ విద్యా సంస్థలకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలి అనే తదితర డిమాండ్లతో జరిగే బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ వివిధ యాజమాన్యాలకు సర్క్యులర్ అందజేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగే బంద్‌ను ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిక అభినయ్, నాయకులు పోతుగంటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నంగునూరు, జులై 22(జనం సాక్షి)**

జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నంగునూరు మండలంలోని ముండ్రాయి, ఖానాపూర్, ఘనపురం, ఖాత, సిద్ధన్నపేట గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు కల్లాటి సంజీవులు, గూడెపు రజినీకాంత్, కొంకటి యాదయ్య, సిరిగిరి శేఖర్, ఎంఆర్పీఎస్ నాయకుడు కందికట్ల రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, నాయకులు దేవులపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్‌లో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు

**– గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

**రాయికోడ్, జూలై 22 (జనం సాక్షి)**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రాయికోడ్ మండలంలో 200 పైచిలుకు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎస్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్,పలువురు కాంగ్రెస్ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని రైకోడ్ మండలానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ అత్యధికంగా రూ.200 కోట్ల పైచిలుకు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర్ రాజ నర్సింహకు మండలం నుండి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క పని కూడా చేయలేదని 18 నెలల కాంగ్రెస్ పాలనలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మాజీ వైస్ చైర్మన్ మహంకాళి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ సతీష్ కుమార్ జీ విటల్ ఎండి తదితరులు పాల్గొన్నారు.

# కొనలను తుంచి నాటు వేసుకోవాలి

**- ఎంఏవో లావణ్య**



**శివ్వంపేట జూలై 22 జనంసాక్షి :**

వరి నాటు వేసుకునే ముందు రైతులు కొనలను తుంచి నాటు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య సూచించారు. మంగళ వారం ఆమె వ్యవసాయ విస్తరణ అధికా రులతో కలిసి శివంపేట గ్రామంలో వరిలో నాటు వేసుకొనే పంట పొలాలను సంద ర్శించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొనాలను త్రోంచి నాటు వేసుకోవడం వలన వరి పైరుకు ఆశించే ఖండం తోలుచు పురుగును నివారించవచ్చునన్నారు. కాండం తోలుచు పురుగు గ్రుడ్లు వరి మొక్క ఆకు కొనాలో ఉంటాయి కాబట్టి కొనాలను తృంచి వేసుకోవడం వలన పురుగు యొక్క ఉధృతిని తాగించవచ్చు అన్నారు. అలాగే నాటు వేసిన వారం పదిరోజులకు 3జీ లేదా 4జీ గూళి కలు ఒక ఎకరానికి 800 గ్రాములో వేసు కోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధి కారులు వినీత, మౌనిక తదితరులు ఉన్నారు.

# కిష్టంపేటలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలు

**కొమురవెల్లి జూలై 22 (జనం సాక్షి)**



ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ పార్టీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ఆదేశానుసారం స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని సన్నాహక సమావే శాల్లో భాగంగా కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి భీమనపల్లి కర్ణాకర్, మండల పార్టీ అధ్యక్షుడు గిస బిక్షపతి , జిల్లా నాయకులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, చేర్యాల పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడు, సన్నాహక సమావేశంలో కిష్టంపేట క్లస్టర్ ఇంచార్జి కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కందుకూరు సిద్ధి లింగం గుప్తా, బుడిగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతుంది తెలంగాణ రాష్ట్రాన్ని ఏడారిగా మారుస్తూ వర్షాలు పడక రైతులు బాధపడుతుంటే కనీసం రైతుల గురించి పట్టించుకోకుండా రైతులకు గోదావరి జలాలు నీటిని పంపుల ద్వారా విడుదల చేయకపోగా బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే లపై నాయకులపై కక్ష సాధింపులకు పోవడం తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఒరగపెట్టింది ఏమీ లేదని అన్నారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందరోజుల హామీలు ఏమయ్యే !

**- మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్**

**చిన్నశంకరంపేట జులై 22(జనం సాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాకపోవడంతో రైతుల ఇంటి పైకి బ్యాంక్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. తప్పనిసరిగా బ్యాంకు రుణం కట్టాలని రైతులను బలవంతంగా బ్యాంక్ అధికారులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరక రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని అలాగే సన్న వడ్ల కు బోనస్ ప్రకటించి ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే రైతులకు అందించాలని కోరారు.

# రేషన్ కార్డుల పంపిణీకి పటిష్ట కార్యాచరణ



విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అధికారులు సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సంక్షేమ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో సంక్షేమ శాఖ అధికారులు పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. మిడ్ డే మీల్స్ తయారు చేసే సిబ్బందికి అవగాహన తప్పనిసరి ఉండాలన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ వర్క్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలో ఫీవర్ కేసులపై ప్రత్యేక డేటా సిద్ధం చేసుకుని అని అడుగు కేంద్రాలలో అన్ని రకాల మందులు స్టాక్ ఉంచుకోవాలని వ్యాధులు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా డెంగ్యూ మలేరియా జ్వరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు, పౌరసరఫరాల శాఖ ద్వారా సిఎంఆర్ డెలివరీ విషయంలో మిల్లర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇస్తూ ఈనెల 27 లోపు పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డి ఎం హెచ్ వో డాక్టర్ శ్రీరామ్, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ,ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్ ,హౌసింగ్ పీడీ మాణిక్యం, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి డియన్ఆర్ ఆర్థిక సహాయం



**ఊర్కొండ జులై 22 (జనం సాక్షి)**

మండలంలోని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన రాచమల్ల బాలనాగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లిద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000 అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగొండ సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శేఖరా చారి, ఉపాధ్యక్షుడు సయ్యద్ హైమద్, నాయకులు రామ్ రెడ్డి, అజీమ్, బాలయ్య, జంగయ్య గౌడ్, అజర్, ఆంజనేయులు, మల్లేష్, చెన్నయ్య, జీవన్, రమేష్, రాజు, జానీలి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత

**జడ్చర్ల, (జనం సాక్షి):**

మున్సి పాలిటీ పరిధిలోని 7వ వార్డు గణేష్ నగర్‌లోని దుర్గా మాతకు మంగళవారం కాలనీ వాసులు బోనాలను సమర్పించారు. 7వ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు దుర్గామాతకు బోనాలను సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, నాయకులు గుండు వెంకటేష్, నర్సింహులు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.





## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**అచ్చంపేట జులై 22 జనం సాక్షి :** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేపు జరగబోయే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్, ఏఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్లు విడుదల చేయాలని, మిస్ కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాంలో పాఠ్యపుస్తకాలు వెంటనే ఇవ్వాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ సాయి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ పంటకు సబ్సిడీ : ఏవో



**పాపన్నపేట, జులై 22 (జనంసాక్షి) :**
దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో రైతులకు (సబ్సిడీ)తో ప్రోత్సహిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి నాగమాధురి రైతులకు సూచించారు. మంగళవారం పొడిచన్ పల్లి రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట సాగు పై అన్నదాతలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ..ఈ పంట సాగులో చీడ పీడలు,కోతుల బెడద,ప్రకృతి వైపరీత్యాలు ఉండవన్నారు. మండల వ్యాప్తంగా 25 ఏకరాల పంట సాగులో ఉందన్నారు. ఏఈవో అభిలాష్,ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ తదితరులు ఉన్నారు.

## నిరసన వ్యక్తం చేసిన ఏబీవీపీ నాయకులు



**జడ్చర్ల, జులై 22 (జనం సాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో అడ్డాకల్ మండల పరిధిలోని గాజులపేట, నెహ్రూ నగర్ గ్రామాలలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ఇంజనీరింగ్ విద్యార్థినిపై ఆ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు అత్యాచారం చేయడాని నిరసిస్తూ మంగళవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివసాగర్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. అత్యాచారం చేసిన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, బాలాజీ, శివాజీ, రామ్ చరణ్, సంతు, శివ, చంద్రశేఖర్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## హద్దునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ బదిలీ

**- నూతన ఎస్సైగా దోమ సుజిత**

**న్యాల్ కల్, జూలై 22 (జనం సాక్షి) :**
న్యాల్ కల్ మండలం, హద్దునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మంగళవారం సాయంత్రం తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న దోమ సుజితను హద్దునూర్ ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. గత ఏడాదిన్నరకు పైగా చెల్లా రాజశేఖర్ హద్దునూర్ ఎస్సైగా విధులు నిర్వహించారు.



# దొంగతనం కేసును చేధించిన పోలీసులు

**గద్వాల నడిగడ్డ,జులై 22 (జనం సాక్షి)**
దొంగతనం కేసును పోలీసులు ఛేదించి ఇద్దరిని అరెస్టు చేశారు. రూ.15 లక్షల విలువ గల సిగరేట్స్ కాటన్ బాక్సులు, రెండు మొబైల్స్, ఒక మారుతి ఏకో వ్యాన్, ఇనుప రాడ్ స్వాదినం చేసుకున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, మంగళవారం ఎస్పీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఐజ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బి.వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈనెల 12న అయిజ పోలీస్ స్టేషనకు వచ్చి తాను అందజా రెండు సంవత్సరాల నుండి జయలక్ష్మి ఏజన్సీ నడుపుతున్నానని, ఈనెల 11న రాత్రి 09:00 గం:ల సమయంలో తన షాప్ కు తాళాలు వేసి ఇంటికి వెళ్లగా మరుసటి రోజున తన షాప్ లో పనిచేసే శివ ఫోన్ చేసి, షాప్ తాళాలు విరగొట్టబడి ఉన్నాయని, షాప్‌లో ఉన్న సిగరెట్ కాటన్ బాక్స్ లు కనిపించడం లేధు అని చెప్పగా, వెంటనే తను షాప్‌కు వచ్చి చూడగా, తన షాప్ లో దాదాపుగా 20 సిగరెట్ కాటన్ బాక్స్ లు కనిపించలేధనీ, వీటి విలువ అందజా 18 లక్షల రూపాయల వరకు కలదనీ, ఈనెల 11న రాత్రి ఎవరో గుర్తు తెలియని దొంగలు తన షాపులో దొంగతనం చేసారని, సంఘటనపై చర్య తిసుకోని న్యాయం చేయాలని పిర్యాదు ఇవ్వగా అయిజ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి నగర్ సిఐ టాటా బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృంధాలతో దర్యాప్తు ప్రారంబించడం జరిగిందనీ,



రాజస్థాన్ రాష్ట్రం చెందిన రతన్ లాల్, బీర్బల్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.బిష్ణయ అనే వ్యక్తి పరారులో ఉన్నట్లు అతని కూడా తొందర్లోనే అరెస్టు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్పి.టి.శ్రీనివాస రావు తో పాటు డిఎస్‌పి వై.మొగిలయ్య, శాంతి నగర్ సి ఐ.టాటా బాబు, ఐజ ఎస్.ఐ. శ్రీనివాస రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి




**- ఎంఈఓ మంజులా దేవి**

**జడ్చర్ల, జులై 22 (జనం సాక్షి):**
మండల పరిధిలోని ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని జడ్చర్ల ఎంఈఓ మంజులా దేవి తెలిపారు.

ఎన్.ఎస్.యు.ఐ నాయకుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఎంఈఓ మంజులా దేవి మున్సిపాలిటీ పరిధిలోని మాచారం దగ్గర ఉన్న మిడ్ ల్యాండ్ పాఠశాలను సందర్శించి, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు ఫిర్యాదులో తెలిపిన విధంగా మిడ్ ల్యాండ్ పాఠశాల ప్రభుత్వం నుంచి మిడ్ ల్యాండ్ పాఠశాలగా అనుమతులు పొంది ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా మిడ్ ల్యాండ్ ఇంటర్ నేషనల్ పాఠశాల, సీబీఎస్ఈ కేంబ్రిడ్జ్ సర్కులంగా కొనసాగడాన్ని తొలగించి వారం రోజుల్లో ప్రభుత్వం అనుమతి మేరకు పాఠశాల పేరును కొనసాగించాలని, ప్రభుత్వ అనుమతులు ఉల్లంఘిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి అనుప శేఖర్, నాయకులు నరేష్ యాదవ్, సాయి తేజ, నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద డాక్టర్ నారాయణరావు బదిలీ



**నిజాంపేట్ జులై 22 (జనం సాక్షి)**
నిజాంపేట్ మండల కేంద్రంలో గల ఆయు ర్వేద ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నారా యణరావు బదిలీ అయ్యారు. నిజాంపేట్ ఆసుపత్రిలో ఇంచార్జీ గా వ్యవహరిస్తూ సేవలు అందించారు. ప్రస్తుతం ప్రభుత్వం మెడికల్ అధికారి గా డాక్టర్ విజేత బదిలీపై రావడం జరిగింది.గ్రామస్తులు డాక్టర్ నారాయణ రావు వీడుకోలు పలుకుతూ డాక్టర్ విజేతకు శాలువలు సన్మానించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి,మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి గ్రామస్తులు రాము, దుర్గయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## వరి నాటును సందర్శించిన వ్యవసాయ అధికారులు

**కొల్చారం, జులై 22 (జనం సాక్షి):**
రంగంపేట లో వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్ క్షేత్రస్థాయిలో వరి నాటు పొలాలను సందర్శించారు. గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ముందుగా పోసుకున్న నారు నాట్లు వేయడం జరుగుతుంది. కావున ఆలస్యంగా అంటే 30 రోజులు దాటిన వరినారులు ఎవరైతే రైతులు నాటు వేస్తున్నారో, నారు ముదిరిన కొద్ది పిలుకలు పెట్టే సామర్థ్యం తగ్గుతుందని కావున రైతు సోదరులు ముదురునారు వేసేటప్పుడు ఎక్కువగా నాటడం దగ్గర దగ్గర నాటడం వంటి చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు పాదులు తీసుకోవడం వలన పంట పక్వదశ లో సుడిదోమ ఉధృతి నుండి కాపాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**రాయికోడ్,జులై 22 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన రాయికోడు గ్రామానికి చెందిన సున్నాయిల అఖిల మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మంగళవారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ ఏ ప్రభాకర్ నాయకులు ఎం శివకుమార్ మహంకాళి పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**అల్లాదుర్గం జులై 22 (జనంసాక్షి) :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేశారేడ్డి అన్నారు. మంగళవారం అల్లాదుర్గం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారికి అందజేశారు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్,కిసాన్ సెల్ నాయకులు బేతయ్య, నాయకులు ప్రభు,బత్తుల సురేష్,సురేష్ గుప్త ,విఠల్,కోంక శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన రాజేంద్రప్రసాద్ యాదవ్



**శ్రీరంగాపూర్ జూలై 22 (జనం సాక్షి)**
హైదరాబాదులో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్‌ని వారి చాంబర్లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, విజయ్ గౌడు ఎల్ల స్వామి తదితరులు ఉన్నారు.

## వైభవంగా ఆషాడ బోనాల సంబరాలు









**రాజాపూర్, జులై 22 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహి ంచారు. పోతురాజు బోనంతో ఊరేగింపు మొదలై ఆడ పడుచులు అలంకరించిన బోనాలు, మొలకతొట్టిలు మహిళలు, చిన్నారులు ఎత్తుకొని డప్పుల దరువులతో, శివసత్తుల పునకాలతో గ్రామీణ సంస్కృతి చూపరులను కట్టిపడేసి నట్లు బోనాలు పోచమ్మ దేవాలయం చేరుకొని నైవేద్యంగా తెచ్చిన అన్నం, మొక్కుబడి గా పెంచిన కోడిపుంజును పోచమ్మ కు నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

**మొగుడంపల్లి జూలై 22 (జనం సాక్షి)**
ఆషాడమాసం చివరి దశకు చేరుకుంది ఈనెల 24తో ఆషాడ మాసం పూర్తికానునందున మంగళవారం వివిధ గ్రామాలలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. మొగుడంపల్లి, ఇప్పేపల్లి, గౌసాబాద్ గ్రామాలలో బోనాల సంబ రాలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంలోన్ని, మండల పరిధిలోని గ్రామాలలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆషాడ బోనాల సందర్భంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాల ఊరేగింపును భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి,తెలంగాణ ఐకాన్ బంగారు భోనం నిషా క్రాంతి విచ్చేసి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.బోనాల ఊరేగింపు అనంతరం ఎల్లమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## కృష్ణారావుకు ఘన స్వాగతం



**రేవల్లి, జూలై 22 (జనంసాక్షి) :** అమెరికాలో వరల్డ్ పోలీస్ అండర్ ఫైర్ గేమ్స్ ఇండోర్ రోయింగ్ గేమ్‌లో 50o విభాగంలో 80 దేశాలు పాల్గొనడంతో మన దేశం నుండి హైద్రాబాద్ డీజీపీ ఆఫీస్‌లో ఐజిపి స్పోర్ట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన పసుపుల కృష్ణారావు రెండు గోల్డ్ మెడల్ సాధించి ఇండియాకు వచ్చిన సందర్భంగా హైద్రాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో పసుపుల కృష్ణారావుకు తన స్వంత గ్రామమైన బుద్దారం గ్రామస్థులు శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పథకం గ్రహీత పసుపుల కృష్ణా రావు మాట్లాడుతూ ప్రపంచ పోలీస్ ఫైర్ క్రీడలలో రెండు బంగారు పతకాలు గెలు చుకున్నందుకు నన్ను అభినందించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థుల ప్రోత్సాహం నాకు ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఈ విజయం గ్రామస్థులతో పంచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. స్నేహం, ఆదరణ జీవితంలో ఎంతో విలువైనవన్నారు. గ్రామస్థుల సపోర్ట్ ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుతున్నానని అన్నారు. స్వాగతం పలికిన వారిలో గ్రామస్థులు యస్.శ్రావణ్ కుమార్, అరు విష్ణు, బిళ్ళకంటి రాజు, పుల్యా నాయక్, పానుగంటి ఓంకార్, ఏషమోని శేఖర్, చిక్కొండ్ర లక్ష్మయ్య, బిళ్ళకంటి సురేష్, నాను నాయక్, బొగ్గు కుర్మయ్య, వంగూరి ఆంజనేయులు, జగపతి రావు, అన్వర్ పాషా, శ్రీను తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

**- ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి**

**మానవపాడు, జూలై 22 (జనం సాక్షి)**



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి సూచించారు. శాంతినగర్‌కు చెందిన వెంకటేష్ అనే వ్యక్తికి ఫేస్బుక్ ద్వారా ఒక వ్యక్తి పరిచయమై ఆ వ్యక్తి చెప్పిన ప్రకారం గోల్డ్ బ్లాక్ చైన్ అనే యాప్‌లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేస్తే 20% బెనిఫిట్ వస్తుందని చెప్పగా అది నమ్మి వెంకటేష్ అనే వ్యక్తి యాప్ నందు ఎనిమిది లక్షల రూపాయలను డిపాజిట్ చేయడం జరిగింది. అతనికి అటు యాప్ నందు 34 లక్షలు క్రెడిట్ అయినట్టుగా యాప్‌లో చూపించింది. ఇతను అట్టి డబ్బులను డ్రా చేసుకుందామని అవతల వ్యక్తికి ఫోన్ చేయగా వారు 15 లక్షలు టాక్స్ పడుతుంది కావున అట్టి డబ్బులు పే చేయమని వారు అడగగా వెంకటేష్ అనే వ్యక్తి మోసపోయాడు అని గుర్తించి సైబర్ క్రైమ్ 1930 నెంబర్‌కి కాల్ చేయగా అతనికి రూ 40000 రూపీస్ అమౌంట్ హోల్డ్ అయినవి. ఇట్టి ఫిర్యాదుపై శాంతినగర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని నాగ శేఖర్ రెడ్డి ఎస్ఐ మంగళవారం తెలిపినారు. పోలీసు వారి విన్నపం ఏమనగా ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తుతెలియని యాప్ నందు డబ్బులు ఇన్వెస్ట్ చేయవద్దని ఎస్సై సూచించారు.

## టీయుడబ్ల్యూజె మహాసభలను విజయవంతం చేయండి

**- వీపనగండ్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్**



**వీపనగండ్ల, జులై 22 (జనం సాక్షి)**
నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే టీయుడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని వీపనగండ్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముంత కృష్ణయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న టీయుడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని అన్నారు. వనపర్తి మండలం చిట్యాల వద్ద దేశినేని ఫంక్షన్ హాల్లో జరగనున్న తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్దన్ రెడ్డి వస్తున్నారని, టీయూడబ్ల్యూజే ఐజేయూ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరు మహాసభలకు హాజరైవిజయవంతం చేయాలని కోరారు.

### విజయవంతం చేయాలి : నల్లగొండ్ల హరీష్



**రేవల్లి, జూలై 22 (జనంసాక్షి)**
ఈ నెల 23వ తేదీన బుధవారం వనపర్తి లో జరిగే టీయుడబ్ల్యూ ఐజేయు జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని రేవల్లి మండల యూనియన్ అధ్యక్షులు హరీష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రేవల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు హాజరై మహాసభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి

**మల్దకల్ జులై 22(జనంసాక్షి)**
మండల పరిధిలోని ఎల్కూరు గ్రామానికి చెందిన తెలుగు వెంకటరాములు(37) అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్యతెలుగు కృష్ణవేణి తెలిపిన వివరాలు ప్రకారం తన భర్త గత కొన్ని సంవత్సరముల నుండి మద్యంకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరిగేవాడని ఈనెల 20వ తేదీనఉదయం 10:30 గంటల సమయంలో మద్యం తాగి మల్దకల్ వైన్ షాప్ ముందరగా బోర్ల పడి ఉండగా అతన్ని చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకుమల్దకల్ ఎస్సై నందీకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.